మీ గళం.. మా కలం...
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :338 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 08-05-2025 పేజీలు :8 వెల : 3 రూ




హైదరాబాద్, మే 7: కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో హైదరాబాద్‌లో 'ఆపరేషన్ అభ్యాస్' నిర్వహిస్తున్నామని హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. ఈ మాక్ డ్రిల్‌లో భాగంగా ప్రజలకు జాగ్రత్తలు, సూచనలు చేస్తామన్నారు. అత్యవసర పరిస్థితులపై అప్రమత్తం చేసేందుకే మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నామని సీవీ ఆనంద్ తెలిపారు. హైదరాబాద్‌లోని 4 ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నామని.. వీటిలో నానల్ నగర్, కంచన్ బాగ్, సికింద్రాబాద్ ఉన్నాయన్నారు. ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు సీపీ తెలిపారు. రెండు నిమిషాల పాటు సైరన్ మోగుతుందన్నారు. సైరన్ మోగగానే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సీపీ తెలిపారు. సైరన్ మోగినప్పుడు ఇంట్లో ఉన్నవారు ఇంట్లోనే ఉండాలని.. బయట ఉన్నవారు సమీప భవనాల్లోకి వెళ్లాలన్నారు. వాహనాలపై ఉన్నవారు సమీప షెల్టర్లలోకి వెళ్లాలని సీవీ ఆనంద్ తెలిపారు. ఆపరేషన్ సింధూర్ అప్రమత్త చర్యల్లో భాగంగా నిన్న కేంద్ర హోం శాఖ విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారని తెలిపారు. ఆపరేషన్ అభ్యాస్ ప్రారంభించాలని చెప్పారని, ప్రజలను అప్రమత్తం చేయడానికి మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేలా సన్నాహక చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన అధికారులు భేటీ అయ్యి మాక్ డ్రిల్‌పై చర్చించినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీలో నాలుగు

2లో

## ఆగని పాకిస్థాన్ అరాచకం..



ఆపరేషన్ సిందూర్‌తో బుద్ధి చెప్పినా.. పాకిస్థాన్ అగడాలు ఆగడం లేదు. జమ్మూ కశ్మీర్‌లోని ఎల్‌ఓసీ(లైన్ ఆఫ్ కంట్రోల్), అంతర్జాతీయ సరిహద్దుల వెంబడి పాకిస్థాన్ జరిపిన జరిగిన భారీ కాల్పుల్లో ఒక మహిళ, ఇద్దరు పిల్లలు సహా పది మంది మరణించగా, 40 మంది గాయపడ్డారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద లక్ష్యాలపై ఇండియా క్షిపణి దాడులు చేసిన తరువాత పాకిస్తాన్ సైనికులు కాల్పుల విరమణ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. ఎప్పటికప్పుడు భారత సైన్యం సమాన స్థాయిలో ప్రతిస్పందిస్తోంది. కానీ, పాక్ సైనికులు సామాన్య ప్రజలను లక్ష్యంగా చేసుకొని కాల్పులకు పాల్పడుతున్నారు.ఒక్క పూంచ్ జిల్లాలో ఇప్పటి వరకు ఏడుగురు మరణించగా, 25 మంది గాయపడ్డారని అధికారులు తెలిపారు. బారాముల్లా జిల్లాలోని ఉరి సెక్టార్‌లో పది మంది గాయపడగా, రాజౌరి జిల్లాలో మరో ముగ్గురు గాయపడ్డారని అధికారులు వెల్లడించారు. 2025 మే 06-07 రాత్రి సమయంలో పాకిస్తాన్ సైన్యం జమ్మూ కశ్మీర్ నియంత్రణ రేఖ, ఐబి(ఇంటర్నేషనల్ బార్డర్) వెంబడి ఉన్న పోస్టుల నుండి ఆర్టిలరీ షెల్లింగ్ తో సహా ఏకపక్ష కాల్పులకు పాల్పడింది" అని భారత సైన్యం తెలిపింది. విచక్షణారహితంగా జరిగిన కాల్పులు, షెల్లింగ్‌లో ముగ్గురు అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై ఇండియా బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ చేపట్టిన తర్వాత ఈ మరణాలు సంభవించాయి.

## హైదరాబాద్‌లో మాక్ డ్రిల్..

### మంత్రి పొన్నం ప్రభాకర్ ఏమన్నారంటే..



హైదరాబాద్: భారతదేశ వ్యాప్తంగా ఇవాళ(బుధవారం) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మాక్ డ్రిల్ నిర్వహించనున్నాయి. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఈ మాక్‌డ్రిల్‌ను నిర్వహిస్తున్నాయి. పహల్గామ్‌ల్ అమాయకులైన భారత పర్యాటకులు 26 మందిని పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేసి చంపేశారు. ఈ ఘటనను ప్రపంచ వ్యాప్తంగా ఖండించారు. ఈ క్రమంలో భారతదేశం, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యలో యుద్ధం వస్తే ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలనే అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాక్ డ్రిల్ జరపనున్నాయి.ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించే మాక్ డ్రిల్‌పై హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈరోజు(మే7) సాయంత్రం 4:00 గంటలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్, కంచన్ బాగ్, నానాల్‌నగర్‌లలో మాక్ డ్రిల్ జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్‌లో ఉన్న కంటోన్మెంట్ ఏరియాల ద్వారా ప్రజలను రక్షించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని...ధైర్యంగా ఉండాలని అన్నారు.

## కేంద్ర జల సంఘం ఛైర్మన్ తో ఉత్తమ్ భేటీ



కేంద్ర జల సంఘం (సిడబ్ల్యుసి) ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో ఇవాళ భేటీ అయ్యారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై "జాతీయ డామ్ సంరక్షణ సంస్థ"(ఎన్.డి.ఎస్.ఏ) నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. ఇంకా.. సమావేశంలో చర్చకు వచ్చిన అంశాల గురించి చూస్తే.. సమ్మక్క సారక్క పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు. కృష్ణానది పై పలు చోట్ల టెలిమెట్రి పరికరాలు ఏర్పాటు అంశం కూడా ఉంది. అనంతరం సమావేశం గురించి ఉత్తమ్ వివరాలు వెల్లడించారు.మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. మేడిగడ్డ డిజైన్.. ఆపరేషన్ లోపాలు ఉన్నాయని ఎన్ డి ఎస్ ఏ నివేదిక స్పష్టం చేసింది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రాజెక్ట్ పునరుద్ధరణ ఎలా చేయాలని మార్గాలు అన్వేషిస్తున్నాం. డిపిఆర్ లో చూపెట్టిన స్థలం వేరు, ఒక ప్రాంతంలో కడతామని మరో ప్రాంతంలో మేడిగడ్డ కట్టారు. మేడిగడ్డ , సుందిళ్ల బ్యారేజ్ ల విషయంలో సిడబ్ల్యుసి సంప్రదింపులతో ముందుకు వెళ్లాలని ఎన్డీఎస్సీ సూచించింది. పాడైపోయిన మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజ్‌లపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై చర్చించా. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు కడతాం. సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టిఎంసిల నీటి కేటాయింపులు వేగంగా జరపాలని కోరా. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కి 90 టీఎంసీలు నీటి కేటాయింపులు చేశారు. మొదటి ఫేస్ కింద వాటిలో తక్షణమే 45 టీఎంసీలు కేటాయించాలని విజ్ఞప్తి చేశాను. అక్రమ నీటి తరలింపుకు చెక్ పెట్టేందుకు కృష్ణాజలాలకు టెలిమెట్రీ పెట్టాలని కోరాం. పోలవరం బ్యాక్ వాటర్ తో తెలంగాణ కొంత ముంపుకు గురయ్యే ప్రమాదం ఉంది. దానికి రిటెన్షన్ వాల్ ను నిర్మించాలని కోరాం." అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

## ఆపరేషన్ సిందూర్.. పోలీసులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు



హైదరాబాద్: దేశ సైన్యంతో మనమంతా అండగా ఉన్నామనే సందేశం ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమయంలో రాజకీయాలు, పార్టీలకు తావులేదని స్పష్టం చేశారు. అత్యవసర సర్వీస్‌లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నామని ప్రకటించారు. ఉద్యోగులు అంతా ప్రభుత్వానికి అందుబాటులో ఉండాలని చెప్పారు. మంత్రులు, అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఇవాళ(బుధవారం) ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ

2లో

## పాకిస్తాన్‌పై ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలి: అసదుద్దీన్

హైదరాబాద్: పాకిస్తాన్‌పై భారత బలగాలు దాడులు చేశాయి. ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ అధికారులు దాడులు జరిపారు. ఆపరేషన్ సింధూర్‌ను పలువురు ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా ఆపరేషన్ సింధూర్‌కు సపోర్టు చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆపరేషన్ సింధూర్‌కు అభినందనలు తెలిపారు.

# హైదరాబాద్‌లో ఆపరేషన్ అభ్యాస్.. మోగనున్న సైరెన్లు

ప్రాంతాలలో మాక్ డ్రిల్ జరుగుతుందని తెలిపారు. సీఎం రేవంత్ నేడు భద్రతపై సమీక్ష నిర్వహించారని. మాక్ డ్రిల్ కోసం ఐసీసీసీ నోడల్ సెంటర్‌గా వ్యవహరిస్తుందన్నారు. 4 గంటలకు ఐసీసీసీ నుంచి ఒక అలెర్ట్ వస్తుందని.. అలెర్ట్ వచ్చాక రెండు నిమిషాలు పాటు సైరన్ మోగుతాయన్నారు. పోలీస్ పెట్రోల్ వెహికల్స్, సైరన్ ఇండస్ట్రియల్ సరిమడ్ రెండు నిమిషాలు మోగుతాయని వెల్లడించారు.వాహనాలపై ప్రయాణం చేసి వారు వాహనాలు ఆపి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని సూచించారు. ఐసీసీసీ నుంచి 15 నిమిషాల తర్వాత మరోసారి సైరన్ మోగుతోందని... అప్పుడు సైనిక చర్య మొదలు అవుతుందన్నారు. ఈరోజు నుంచి పరిస్థితి సానుకూలంగా మారేదాకా ఉద్యోగుల సెలవులు రద్దు కోసం సీఎం ఆదేశించారని తెలిపారు. ఫేక్ న్యూస్ పట్ల జనాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియాపై సైబర్ సెక్యూరిటీ నిఘా ఉంటుందన్నారు. ఏదైనా విపత్కర పరిస్థితి తలెత్తితే డాక్టర్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. జీహెచ్ఎంసీ ఇతర విభాగాలు కూడా అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు పరికరాలు అందుబాటులో ఉంచుకుని యాక్షన్ కోసం సిద్దంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని సీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

# హైదరాబాద్‌లో మాక్ డ్రిల్.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఏమన్నారంటే..

ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు, పరిస్థితులు కనిపిస్తే దగ్గరలోని పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# ఆపరేషన్ సిందూర్.. పోలీసులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం(మే8) సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు.

# పాకిస్తాన్‌పై ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలి: అసదుద్దీన్

పాకిస్థాన్‌లోని ఉగ్రవాద లక్ష్యాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను పూర్తిగా నాశనం చేయాలని తెలిపారు. జై హింద్.. ఆపరేషన్ సింధూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారు.కాగా.. భారత పర్యాటకులపై ఇటీవల జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రమూకలు దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో 26 మంది భారత పర్యాటకులు చనిపోయారు. ఈదాడులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా ఖండించాయి. ఈ క్రమంలో భారతదేశానికి పలు దేశాలు మద్దతు ఇచ్చాయి. పాకిస్తాన్ ఉగ్రవాదులు తమపై చేసిన దాడులకు గట్టిగా సమాధానం చెబుతామని భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆ దేశాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై భారత బలగాలు దాడులు చేశాయి. ఈదాడుల్లో 50కు పైగా ఉగ్రవాదులు మృతిచెందగా... పలువురికి తీవ్రగాయాలైనట్లు తెలుస్తోంది.

# భారత్‌లో ఉగ్రవాదానికి స్థానం లేదు ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** భారత్ భూభాగంలో ఉగ్రవాదానికి స్థానం లేదు.. భారతదేశం ఎల్లప్పుడూ ఉన్నతంగా నిలుస్తుంది అని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. మన శాంతిపై ఉగ్రవాదం చేసినప్పుడు.. మన ఐక్యత బలంతో, మన సైనికుల ధైర్యంతో మనం ప్రతిస్పందిస్తామని హరీశ్‌రావు అన్నారు. భారత సైన్యాన్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. వారికి వెన్నుదన్నుగా నిలబడుతామని ఆయన స్పష్టం చేశారు. ఉగ్ర మూకలపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు వందనమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు

# భూగర్భ జలాలు అడుగంటి పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్



**నాగారం నమస్తే హైదరాబాద్:(మే 7)** భూగర్భ జలాలు అడుగంటి పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. మండల పరిధిలోని మాణిక్యం తండాలో బుధవారం ఏర్పాటు చేసిన కళాజాత కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ఎండ తీవ్రతకు భూగర్భ జలాలు అడుగంటి పోకుండ నీటి నిలువలు పెంచడానికి చెక్ డ్యాములు, ఊరకుంటల సామర్థ్యం పెంచాలని నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు సూచించారు.వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, మాదకద్రవ్యాల వాడకం ద్వారా యువత తల్లిదండ్రులకు భారం కావద్దు భరోసా కావాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు "భూ భారతి" చట్టం గురించి ప్రజలకు కళారూపాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి దావుల సంతోష్, సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు-తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(మే 07)** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.బుధవారం నాగారం మండలం మామిడిపల్లి గ్రామంలో ఉపాధి హామీ నిధుల నుండి 20 లక్షల వ్యయంతో మంజూరైన నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చడమే ప్రజా ప్రభుత్వ పాలన అని అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు పలు సమస్యలు విన్నవించుకోగా ప్రభుత్వ పాఠశాల ముందు ఉన్న ఎస్సారెస్పీ కాలువ చుట్టూ కంచె ఏర్పాటు చేస్తా అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈఈ బాబూరావు,ఎంపిడిఓ మారయ్య,గిర్దావరి అల్లాద్దీన్,పంచాయతీ సెక్రటరీ వెంకటేష్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొడుసు లింగయ్య,బుచ్చిబాబు,కడియం పరమేష్,నరసింహా రెడ్డి, మొల్కపరి పుల్లయ్య,అశోక్ రెడ్డి,మామిడి పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు అంబటి శ్రీనివాన్,సురేష్,ఉప్పలయ్య,శ్రీకాంత్,నర్సయ్య,లింగయ్య,అవిలయ్య,సాయి,మహేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దామోదర్ సంజీవయ్య వర్ధంతి



**కాజీపేట మే 07 నమస్తే హైదరాబాద్** 47 వ డివిజన్ బాపూజీ నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు షేక్ అస్గర్ ఆధ్వర్యంలో ఉమ్మడి మాజీఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దామోద ర్ సంజీవయ్య వర్ధంతి కార్యక్రమం జరిగింది అనంతరం 47 డివిజన్ కాంగ్రెస్ దళిత నాయకుడు మైసరపు సిరి ల్ లారెన్స్ మాట్లాడుతూ 19 72లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య పనిచేశారు మరియు రెండుసార్లు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా రెండుసార్లు పని చేశారు కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షునిగా 38 సంవత్సరాలు చిన్న వయసులో పనిచేశారు ఇట్టి విషయాన్ని గుర్తు పెట్టుకొని దామోదర్ సంజీవయ్య వర్ధంతి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇప్ప శ్రీకాంత్ సిల్వేరు విజయభాస్కర్ తమ్ముడి మధు తిరుపతి శ్రీనివాస్ బొబ్బిలి నాగరాజుఅలీమ్ భాయ్ పోగుల శ్రీనివాస్ దార్ల రాజ్ కుమార్ మాతంగి స్వామి భద్రయ్య డిసి మౌళి దుప్పటి శరత్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# అల్లూరి సీతారామ రాజు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న గొట్టిముక్కల జస్వంత్ రావు



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** కెపిహెచ్ బి లోని అల్లూరి సీతారామ రాజు విగ్రహం వద్ద బుధవారం క్షేత్రియ యూత్ ఫెడరేషన్ (కే వై ఎఫ్) ఆధ్వర్యంలో అల్లూరి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల జస్వంత్ రావు (దేశాల్) దేశాల్ మిత్రమండలి సభ్యులతో కలిసి పాల్గొన్నారు. వారు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అల్లూరి సీతారామ రాజు వంటి మహానాయకుని స్ఫూర్తి నుండి యువత ప్రేరణ పొందాలి అని జస్వంత్ రావు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పలువురు కే వై ఎఫ్ సభ్యులు, స్థానికులు పాల్గొని అల్లూరి సేవలను స్మరించుకున్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు....



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ లో గల శ్రీ సీతారామాంజనేయ దేవాలయం లో ఆర్య వైశ్య మహాసభ, ఐవీఎఫ్ , ఐక్య వేదిక, ఆర్య వైశ్య సంఘం చందానగర్ వారి ఆధ్వర్యంలో కళశ యాత్ర,కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందానగర్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,ఆర్య వైశ్య సంఘం సభ్యులు పబ్బ మల్లేష్ గుప్త, పసుమర్తి శ్రీనివాస్ గుప్త. దారా లక్ష్మణ్ గుప్త. కే ఎస్ సంపత్ కుమార్ గుప్త .జయకృష్ణ గుప్త . నటరాజ్ గుప్తా, బడంపేట్ వెంకటేష్ గుప్త, వనమా శ్రీనివాస్ గుప్త, పబ్బ శ్రీనివాస్ గుప్త, ఐత భాస్కర్ గుప్త,చిన్నం సత్యనారాయణ గుప్త, కోటేశ్వర రావు, పృధ్వీ గుప్త,కే వి గుప్త,జయకిశోర్ గుప్త,నటరాజు గుప్త,లక్ష్మి అన్నపూర్ణ . గాయత్రీ. లలిత సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో స్వామి వారి శాంతికళ్యాణము

## 2000 మందికి మహా అన్నదాన కార్యక్రమం హుజూర్ నగర్ ఎస్ ఐ ముత్తయ్య



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఈరోజు ఆరాధన కార్యక్రమం స్వామివారి శాంతికళ్యాణ నిర్వహించడం జరిగింది అనంతరం 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాయంత్రం స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ ఎస్ ఐ ముత్తయ్య రాష్ట్ర మున్నూరు కాపుసంఘ ఉపాధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందరావు విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు చేపూరి నరసింహ చారి రాగి శ్రీనివాసచారి కార్పెంటర్స్ అధ్యక్షులు గోదూరి బ్రహ్మచారి కార్యదర్శి ఉపేంద్ర చారి కోశాధికారి రాగి రాజశేఖర్ చారి రాళ్ల బండి శ్రీనివాసచారి శ్రీపాది నరసింహాచారి పెద్దోజు సూర్యనారాయణ చారి కాతోజు శివా చారి చికాకుల హరీష్ చారి. కేశవరపు విజయ్ మహంకాళి శంకర్ సూరోజు శ్రీనివాస్ ఆచారి బ్రహ్మచారి సోమాచారి పాపాచారి బ్రహ్మచారి లక్ష్మణాచారి పూజారి నవీన్ రుద్రోజు శ్రీనివాస చారి శ్రీపాదూ రంగయ్య చారి మంగాచారి. రాగి భద్ర చారి రావుల రమ చేపూరి పద్మ చికాకుల రామ సీతమ్మ స్వాతి నాగమ్మ వెంకటమ్మ తదితరులుపాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు పార్టీ నిరంతర కృషి చేస్తుంది

## సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



నమస్తే హైదరాబాద్ : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వారికి అండగా భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం కృషి చేస్తుందని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. కోదాడ మున్సిపల్ పరిధిలోని స్థానిక తమ్మర బండ పాలెం లో గల కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి అపార్ట్మెంట్స్ లో అనంతగిరి మండల మహాసభను దేగ ఈరన్న బాణాల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జూన్ 9వ తారీకు జరిగే కమ్యూనిస్టు పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజా సమస్యలను పరిష్కారానికి పేద ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామాలలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అలాగే రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వం అందిస్తున్న సమక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అధికారులు ప్రజాప్రతినిధులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అనంతగిరి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ మండల కార్యదర్శిగా ఎరసాని రవి ,సహాయ కార్యదర్శులుగా దేగ ఈరన్న, షేక్ లాల్ 15 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, పోతురాజు సత్యనారాయణ, వీరబాబు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి-ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు

నమస్తే హైదరాబాద్ : కోదాడ రామాలయంలో డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, రూరల్ సీఐ రజిత రెడ్డి ప్రత్యేక పూజలు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, రూరల్ సిఐ రజిత రెడ్డి లు అన్నారు. బుధ వారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినం సందర్భంగా పట్టణంలోని స్థానిక కోదండ రామస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిలుగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కరుణ కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రజల మధ్య మమతానురాగాలు, పరోపకారం భావాలు పెరుగుతాయి అన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని తిరొక్క పూలతో పుష్పాలంకరణ చేసి అందంగా అలంకరించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. కాగా ఆలయానికి వచ్చిన భక్తులకు నాగు బండి. వీరయ్య, భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్ర. వెంకటనారాయణ జ్ఞాపకార్థం వేలాది మంది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని రూరల్ సీఐ రజిత రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగు బండి రంగా, జ్యోతి, యర్రా భారతమ్మ, యర్రా. శ్రీనివాసరావు, జ్యోతి, చంద్రశేఖర్, అనూష, యర్ర వశిష్ట, గాయత్రి, విదిగ్న చారుహాసిని, పైడిమర్రి సత్తిబాబు, పైడిమర్రి. వెంకటనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు గరిడేపల్లి. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా వాసవి జయంతి ఉత్సవాలు




కాజీపేట మే 7 (నమస్తేహైదరాబాద్) వాసవి మాత జయంతి సందర్భంగా మడికొండ వాసవి భవనంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుంకుమ పూజ నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో రావి కంటి చంద్రశేఖర్ వాసవి, పెద్ది నవీన్ లావణ్య, దొంతుల నగేష్ సువాసిని, దొంతుల సమ్మయ్య రాధా, దొంతుల ప్రవీణ మాధవి, ఆకుల రామకృష్ణ రాణి తదితరులు పాల్గొన్నారు.




# నల్లగండ్ల అపర్ణ నియో మాల్,లింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద పోలీసుల మాక్ డ్రిల్




నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. ఈ క్రమంలో చందానగర్ సీఐ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, ఆర్ పి ఎఫ్ పోలీసులతో కలిసి నల్లగండ్ల అపర్ణ నియో మాల్,లింగంపల్లి రైల్వే స్టేషన్ లలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. అనంతరం పోలీసులు మాట్లాడుతూ ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడవద్దని అన్నారు.

# డిప్యూటీ కమిషనర్ ను కలిసిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ వి ప్రశాంతిని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకే ఇచ్చి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.. గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలను, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై డీసీ తో చర్చించామని తెలిపారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.అదేవిధంగా చెరువుల సుందరీకరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు.

# ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక కరపత్రం ఆవిష్కరించిన కత్తుల సుధాకర్



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక దేవరుప్పుల మండల అధ్యక్షుడు కత్తుల సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయన చేతుల మీదుగా కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 25 ఆదివారం ఉదయం 11:30 నిమిషాలకు చలో పాలకుర్తి తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను తెలంగాణ ఉద్యమకారులు మేధావులు విద్యార్థులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోని పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ మాల ప్రభాకర్ , పొలాస సోమయ్య, వీరన్న,రాములు, శీను, మహేష్, గేమ,బీమ్ల,నరేష్, నరసింహ, నాయక్ కిషన్ మహేష్,రాము, తదితరులు, పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు



కొడకండ్ల (నమస్తే హైదరాబాద్ )పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు,
కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల అండాలు శ్రీరాములు
కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,
మార్కెట్లోకి వరి ధాన్యం విక్రయించడానికి వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు, కలగకుండా వారికి అన్ని విధాల సౌకర్యాలు అందిస్తూ, వారి దాహార్తి తీర్చడం కోసం, చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో,వైస్ చైర్మన్ ఈ రెంటి సాయి కృష్ణ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది.

# నామినేటెడ్ పదవుల్లో మాదిగలకు ప్రాధాన్యత ఇవ్వాలి

## చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం పైన మండిపడ్డ మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు -మైస ఉపేందర్ మాదిగ



ధర్మసాగర్ మే 7 నమస్తే హైదరాబాద్
ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడుస్తున్న ఎక్కడేసిన గొంగడి అక్కడే ఉంది అన్నట్టు ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన దళితుల అభివృద్ధి కొరకే మా ప్రభుత్వం పని చేస్తుందని మాటలు తప్ప చేతలు లేవని అంబేద్కర్ అభయ హస్తం అటకెక్కించారని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి %వీన్రూా% వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ ప్రభుత్వం పై మండి పడ్డారు.ధర్మసాగర్ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ దళితులపైన సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా దళిత కుటుంబాలందరికీ అంబేద్కర్ అభయ హస్తం అందేలా చూడాలనీ ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న దళితబంధు పథకం లబ్ధిదారులు ఎంపిక జరిగిందని వెంటనే ప్రభుత్వం దళిత బంధు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారు రాసినటువంటి ఆర్టికల్ 3 ప్రకారం చిన్న రాష్ట్రాల ద్వారా ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని ఆ మహానుభావుడు రాసిన రాజ్యాంగం ద్వారా తెలంగాణ సాధించుకున్నాం.
అంబేద్కర్ గారు కొన్ని వర్గాల వారికే పరిమితం కాకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోరుకునే విధంగా ఉండేవారని ఆ యొక్క మహానుభావుడు పేరు మీద అంబేద్కర్ అభయ హస్తం పెట్టడం చాలా సంతోషకరం కానీ గత ప్రభుత్వం దళితులు అభివృద్ధి చెందాలని దళిత బంధు పథకం కింద కొన్ని కుటుంబాలకు మాత్రమే ఇచ్చారు కానీ కాంగ్రెస్ దళితుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం కోసం 12 లక్షల రూపాయలు ఇస్తాము అని మాటలు తప్ప చేతలు లేవని అన్నారు.
దళితుల ఓట్లను దండుకోవడం కోసం మరోసారి దళితులను మోసం చేస్తున్నదని, ఓడెక్కాక ఓడ మల్లన్న ఓడ దిగాక బోడ మల్లన్న అన్నట్టు ఉంది కాంగ్రెస్ పాలన అని ప్రభుత్వం పై మండి పడ్డారు
దళితులపైన సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న %జవీ% రేవంత్ రెడ్డి గారు మాటలు తప్ప చేతలు లేవని , ఇప్పటికైనా దళితుల ఆర్థిక స్థితిని మెరుగు పరిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం %జవీ% రేవంత్ రెడ్డి అంబేద్కర్ అభయ హస్తం దళితులకు అందేలా చూడాలన్నారు.
రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రేషన్ కార్డు సంబంధం లేకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు దళితులకు రాజీవ్ యువ వికాస్ పథకం ఎలాంటి %జ×దీ×రా% స్కోర్ లేకున్నా నాన్ లింక్డ్ స్కీమ్ ద్వారా అర్హులైన వారికి అందరికీ ఇవ్వాలి.సాధ భైనామ ద్వారా అప్లై చేసుకున్నా రైతులకు ఉచితంగా పట్టాల పంపిణీ చేయాలి.

# పహల్గామ్ బాధిత మహిళల ప్రతీకారానికి చిహ్నామే ఆపరేషన్ సింధూర్ - దొడ్ల వెంకటేష్ గౌడ్

నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులను ఉగ్రవాదులు అతి కిరాతకంగా చంపిన విషయం విదితమే. ఈ దాడిలో కేవలం పురుషులను మాత్రమే చంపి మహిళలకు వారి పసుపుకుంకుమలు దూరం చేసారు. ఈ బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు రంగంలోకి దిగిన భారత సైన్యం వారి నుదిటిన ఏ సింధూరాన్నైతే చెరిపేశారని ఉగ్రవాదులు విర్రవీగారో వారి మనుగడనే లేకుండా 'ఆపరేషన్ సింధూర్' పేరుతో భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌తో పాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై మెరుపు దాడులు చేసి విజయవంతంగా ధ్వంసం చేసిన సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హొటల్ చౌరస్తాలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో యువనేత





దొడ్ల రామకృష్ణ గౌడ్ మరియు డివిజన్ నాయకులతో కలిసి భారత్ మాతాకి జై, పాకిస్తాన్ డౌన్ డౌన్ నినాదాలతో టపాసులు కాల్చి సంబురాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉగ్రవాదుల కవ్వింపు చర్యలకు చూస్తూ ఊరుకున్నాం, దాడులు చేస్తున్నా సహించాం కానీ కళ్లెదుటే కట్టుకున్న వాళ్లను కాల్చేసి దిక్కున్నచోట చెప్పుకోమంటే ఎలా ఊరుకుంటాం ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన ప్రతీ మహిళ ప్రతీకారానికి చిహ్నంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ ఆర్మీకి జోహార్లు అని అన్నారు. ఉగ్రవాదుల పేహల్గామ్ దాడికి కౌంటర్గా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధుర్ విజయవంతం అయిన సందర్భంగా ఆల్విన్ కాలనీ లో పెద్ద ఎత్తున సంబరాలు చేపట్టాం అని తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వాసవి మాత జయంతి వేడుకలు



నమస్తే హైదరాబాద్ : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు కందుకూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం వాసవి నగర్ వద్ద నుంచి 102 ఆర్యవైశ్య మహిళలచే కలిశాల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. మేళ తాళాలతో జై వాసవి మాత నినాదాలతో వందలాది మంది ఆర్యవైశ్యులు ఊరేగింపుగా పెద్ద బజారు నందు ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అంతకుముందు వాసవి నగర్ వద్ద 102 కలిశాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్గమధ్యంలో అమ్మవారికి వారు పోసి కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి స్వాగతం పలికారు. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. 102 కలిశాలతో తీసుకొచ్చిన పవిత్ర జలాన్ని భక్తుల చేతులు మీదుగా ఆలయ అర్చకులు బాలయ్య స్వామి, రాజా స్వామి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. శ్రీ వాసవి అమ్మవారి మూలవిరాట్ ను, అమ్మవారి ఆలయాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు తో పాటు వాసవి మాత మూల మంత్ర జప హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం, గౌరవ అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు, గౌరవ ప్రధాన కార్యదర్శి నల్లమల్లి వెంకటేశ్వర్లు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఇన్నమూరి నరసింహ, ఆలయ కమిటీ సభ్యులు, ఆర్య వైశ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నమస్తే హైదరాబాద్ :**
క్రోసూరు మండలం దొడ్లేరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2013-14 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.అనంతరం వారి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు.విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జెల్ది నరసింహారావు, తాళ్లూరి నాగేంద్రబాబువెంకట్ , ఇస్లాం, రాజు, కోటేశ్వరరావు రావు, పాపయ్య, శ్రీ రాములు నాయక్, బాలరాజు,నవీన్,నాగ సృజన,స్నేహ గాయత్రి, కోటేశ్వరి, సుస్మిత,తదితరులు పాల్గొన్నారు.


## నూతన వ్యాపారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా :



**నమస్తే హైదరాబాద్ :** సత్తెనపల్లి పట్టణం గడియార స్తంభం దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి సూపర్ మార్కెట్ ను ప్రారంభించారు సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ
ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అర్హులైన వారికి లేట్ బర్త్ సర్టిఫికెట్లను అందజేసిన వేటపాలెం ఎమ్మార్వో,మరియు ఎంపీడీవో

**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం : బుధవారం వేటపాలెం మండలం తాసిల్దార్ కార్యాలయం నందు మండలంలోని చల్లారెడ్డి పాలెం పంచాయితీ,రామన్నపేట పంచాయతీల పరిధిలోని కొనిజేటి నగర్ కాలనీ, వినాయకపురం,బాపయ్య నగర్, న్యూ రోశయ్య కాలనీ, పార్వతీపురం కాలనీలకు చెందిన 18 సంవత్సరాలు పైబడిన వారికి ఆధార్ లేని 40 మంది యానాదులకు ఆధార్ ఎన్రోల్మెంట్ చేసుకొనుటకు బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డిఓ ద్వారా వచ్చినటువంటి లేట్ బర్త్ సర్టిఫికెట్లు వేటపాలెం ఎమ్మార్వో పి శివపార్వతి మరియు ఎంపీడీవో రాజేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యానాది సంఘాల మహాకూటమి రాష్ట్ర అధికార ప్రతినిధి యాకసిరి నరసింహరావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు వేటగిరి సంజీవరావు,రాష్ట్ర యూత్ ఆర్గనైజర్ గందళ్ళ నరేష్, బాపట్ల జిల్లా అధ్యక్షుడు నక్క నాగేశ్వరరావు,రామన్నపేట వార్డు నెంబర్ చౌటూరు లక్ష్మి,వేటగిరి ఆదెమ్మ, పొట్లూరు శ్రీను,పొన్నం జాలయ్య,చేవూరి పావని,మల్లవరపు కోటేశ్వరరావు,ఇండ్ల గురవయ్య లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.



# గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





**నమస్తే హైదరాబాద్ :** అమరావతి మండలం కర్లపూడిలో భూ సేకరణ పై జరిగిన గ్రామ సభలో పాల్గొన్నారు పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులతో కలిసి భూ సేకరణ పై రైతులకు ఉన్న అనుమానాలను ఎమ్మెల్యే నివృత్తి చేశారు
అమరావతి రాజధానిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు
ప్రపంచం అమరావతి వైపు చూసేలా రాజధానిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికా బద్ధంగా పని చేస్తారనే నమ్మకంతో రైతులు ఉన్నారన్న ఎమ్మెల్యే.
భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం భూములు ఇచ్చేందుకు రైతుల ముందుకురావాలన్న ఎమ్మెల్యే.
మేలు చేసే ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించేందుకు ముందుకు రావడం సంతోషంగా ఉందన్న ఎమ్మెల్యే.
ప్రజారాజధాని నిర్మాణం కోసం చంద్రబాబు చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్న ఎమ్మెల్యే.
కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మార్వో దానియేల్, ఎంపీడీవో పార్వతి , మండల పార్టీ అధ్యక్షులు మల్లాది విష్ణు మరియు గ్రామ నాయకులు.

# ఘనంగా బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవం





**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు స్థానిక ఎస్సీ కాలనీ లోని కొలువై ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా బుధవారం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు అందుకున్నారు ఈ సందర్భంగా భక్తులు కానుకలు సమర్పించారు గుడిని ప్రతిష్ఠించిన అంచల బుషి పాళిదాసు (అనయ్యగారు) మనవడు ధర్మకర్త ఎద్దల భాస్కర్ దగ్గరుండి కార్యక్రమాన్ని నడిపించారు అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు పెద్దలు అర్తిమల్ల రమేష్, గల్లా వెంకటరావు, ఏటుకూరి బ్రహ్మయ్య, గల్లా బాబురావు, గల్లా శివ నాగరాజు, గల్లా వసంతరావు ఇంకా పలువురు గ్రామ పెద్దలు కార్యక్రమాన్ని జయప్రదం గావించారు

# ప్రజల నాయకుడు ఎమ్మెల్యే ఏలూరి: అభినందించిన మంత్రి!

- పేదల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత
- 2029లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలి
- అప్పుడే ప్రజాస్వామ్యం మునుగడ, రాష్ట్ర అభివృద్ధి
- నిబద్ధత కలిగిన నేత ఎమ్మెల్యే ఏలూరి
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు ఏలూరి
- సీఎంఆర్ చెక్కుల పంపిణీలో మంత్రి పార్ధసారథి ,ఎమ్మెల్యే ఏలూరి



**నమస్తే హైదరాబాద్ :**
ప్రజల సంక్షేమ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని గృహనిర్మాణ శాఖామంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.
బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో, జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారధి,శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చేతుల మీదుగా 37 మంది లబ్ధిదారులకు రూ. 28,85,002 రూపాయలు)విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని, పేదలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. 2029లో మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని అప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ, అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వం కంటే సంక్షేమ పథకాలను అత్యధికంగా అందిస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలు అందిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎమ్మెల్యే ఏలూరి విశేష ప్రజాదరణ కలిగిన నేత అని మంత్రి పేర్కొన్నారు. ప్రజా సమస్యలకే ఎమ్మెల్యే ఏలూరి అత్యధిక ప్రాధాన్యత ఇస్తాడని అభివృద్ధి సంక్షేమం తప్ప వేరే ఆలోచన ఉండదన్నారు. వివాద రహితుడిగా అభివృద్ధి కాముకుడిగా మంచి పేరు ఉందన్నారు.ఎమ్మెల్యే ఏలూరి తెలుగు దేశం పార్టీకి నిబద్ధత కలిగిన నేతగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత సన్నితుడన్నారు. ఉన్నత ఆశయాలు కలిగిన స్వార్థం లేకుండా నియోజకవర్గా అభివృద్ధి ఆయన లక్ష్యం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రంలో పేదలకు ఎంతో మేలు జరుగుతుంది. తమ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్య సంరక్షణకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని, ఇది పేదల ప్రభుత్వం ప్రజల మంచి కోరే ప్రభుత్వం కష్టాల్లో బాధల్లో ఉన్న ప్రజలకు ఆసరాగా ఉండే ప్రభుత్వం. ఇప్పటివరకు నియోజకవర్గంలో 730 మందికి 4 కోట్ల 65 లక్షల 54 వేల 512 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కేవలం పర్చూరు నియోజకవర్గంలోని నిరుపేదలకు ఈ సహాయనిధి అందిందని గర్వంగా చెప్పగలుగుతున్నానని ఎమ్మెల్యే సాంబశివరావు అన్నారు

## క్రీడాకారులకు ప్రత్యేక డిఎస్సి ని నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వానికి అభినందనలు
## ఏ కె యు పిడి డాక్టర్ సయ్యద్ .ఆసిఫుద్దీన్



నమస్తే హైదరాబాద్ : ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాలో వ్రాత పరీక్ష లేకుండా, డిఎస్సి లో క్రీడాకారులకు క్రీడలలో వారు కనబరిచిన అత్యుత్తమ ప్రతిభ ఆధారంగా అవకాశం కల్పించడం గొప్ప చారిత్రాత్మక అంశమని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఫిజికల్ డైరెక్టర్., ప్రముఖ క్రీడాకారుడు, డాక్టర్ సయ్యద్ ఆసిఫుద్దీన్ అన్నారు.ఈ విధానం వల్ల క్రీడాకారులలో క్రీడల పట్ల మక్కువ ఎక్కువగా ఏర్పడుతుందన్నారు. క్రీడాకారులకు, క్రీడా రంగానికి సముచిత ప్రాధాన్యం ఇవ్వాలనే సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేకించి స్పోర్ట్స్ కోటా డిఎస్సీ ని నిర్వహించనుండటం ముదావహమని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రక్రియ వల్ల క్రీడల పట్ల విద్యార్థులకు ఆసక్తి మరింతగా పెరిగే అవకాశం ఉ ందని ఆయన జోస్యం చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యాలయాలలో విద్యార్థులు క్రీడలను ఆడటం తప్పనిసరిచేయాలని, దానివల్ల వారిలో శారీరక, మానసిక శక్తులు ప్రజ్వరిల్లు తాయని వివరించారు.

.క్రీడాకారులకు ప్రత్యేక డీఎస్సీ ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించ నుండటం అంటే క్రీడాకారులకునుసమచితస్థాయిలో గౌరవించినట్లేనని ఆయన స్పష్టం చేశారు.

## మేదరమెట్ల సంతలో దాహం..కేకలు!



నమస్తే హైదరాబాద్ :
మేదరమెట్లలో యార్డు నందు వ్యవసాయ మార్కెట్ యార్డ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సంత నిర్వహించారు. అయితే సంతలో ఎక్కడ నీటి కొళాయిలు లేకపోవడంతో సంతకు వచ్చే ప్రజలతోపాటు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అసలే ఎండాకాలం కావడంతో సంతలో గుక్కెడు నీళ్లు కూడా దొరకటం లేదని వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. గత సంవత్సరాలుగా ఇదే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.

## విద్యార్థులు మంచి అలవాటులను నేర్చు!

నమస్తే హైదరాబాద్ : ,శాఖగ్రంధాలయంలో పదవరోజు వేసవి శిక్షణ తరగతులు భాగంగా కథలు బుధవారం చదివించారు.. తదుపరి సింగరాయకొండ జడ్పీహెచ్ బాయ్స్ స్కూల్ పిటి మాల్యాద్రి విద్యార్థులకు యోగ ఆసనం లు గురించి వివరించి ఆసనములను విద్యార్థులతో చేపించినారు. పుస్తక పఠనం వలన మంచి విజ్ఞానాన్ని వినయమును తెలుసుకోవచ్చని ప్రతి ఒక్క పుస్తకంలో మంచి సందేశం గురించి వ్రాయబడి ఉంటుందని వేసవి సెలవులు విద్యార్థులు మీ తోటి విద్యార్థులను కూడా తీసుకొని వచ్చి పాల్గొనేలాగా చేయమని గ్రంథాలయానికి రావడం మంచి అలవాటని విద్యార్ధులకు తెలియజేసారు.విద్యార్థులు 10 ,ఫ్యాకల్టీ ఒకరు. జడ్పీహెచ్ బాయ్స్ స్కూల్ మాస్టారు కథలు చదివించడం యోగ అంశములు నేర్పించడం ,. గుడ్ హ్యాండ్ రైటింగ్ తదితర వాటిని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలోగ్రంథ పాలకురాలు పి నాగ రజని , తదితరులు పాల్గొన్నారు.



## అల్లూరి శీతా రామరాజు 100వ వర్ధంతి వేడుకలు

నమస్తే హైదరాబాద్ : ,స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో మన్యం వీరుడు అల్లూరి శీతా రామరాజు 100వ వర్ధంతి ని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళును అర్పించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నాదుల రాఘవయ్య, శాసనసభ నియోజకవర్గ సమన్వయకర్త గట్టమనేని హరిబాబు, పట్టణ శాఖ అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాదరావులు ,

పాల్గొని మనదేశ స్వాతంత్రయ సమరం లో అల్లూరి సీతారామరాజు చిరస్మరనీయుడని దేశభక్తి, ధైర్యసహసాలకు ప్రతిరూపం అని, 1922 వ సంవత్సరంలో రంపా తిరుగుబాటులో బ్రిటిష్ పాలనను గట్టిగా ఎదుర్కొన్నారని "మన దేశం మనదే" అనే జాతీయ స్ఫూర్తిని ప్రజల్లో నింపారని కేవలం 27 ఏళ్ల వయస్సులో దేశం కోసం ప్రాణత్యాగం చేశారని, ఆయన చేసిన త్యాగాన్ని భారతదేశం ఎన్నటికీ మరిచిపోలేదని 100వ వర్ధంతి సందర్భంగా ఆయనకు శతకోటి వందనాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు జగన్నాథం వైకుంఠం ఉపాధ్యక్షులు బొర్రా కోటేశ్వరరావు కార్యదర్శి



యద్దనపూడి శ్రీధర్ కోశాధికారి చిన్ని పాండురంగయ్య సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య తానికొండ కోటయ్య పాలూరు మాలకొండ రెడ్డి కిసాన్ మోర్చా భాద్యులు నవులూరి రాజేష్ డాక్టర్ గట్టుపల్లి గౌరీ శంకరశర్మ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల మధ్యలో పుట్టినరోజు జరుపుకున్న వెంకట శివ సాయి




నమస్తే హైదరాబాద్ : ,పట్టణంలోని కోవూరు రోడ్ లో ఉన్న స్వర్ణ స్వయంకృషిమానసిక వికలాంగుల పాఠశాల రెండు బ్రాంచీలలో బుధవారం అల్లూరి వెంకటసాయి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణములోని నాంచారమ్మ కాలనీలో నివాసమంటున్న అల్లూరి చంద్రశేఖర్ కనకదుర్గ కుమారుడైన వెంకట శివ సాయి తల్లి తండ్రి అయిన చంద్రశేఖర్ దంపతులు మాట్లాడుతూ తమ కుమారుడి పుట్టినరోజు సందర్భంగా వికలాంగుల మధ్య పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఇలాంటి పుట్టినరోజులు ఇలాంటి వారి మధ్యలో జరుపుకొని వారికి ఆనందాన్ని కలుగ చేయవలసిందిగా కోరుతూ అనంతరం పాఠశాలలో నివసిస్తున్న వారందరికీ పఫ్ లు బిస్కెట్ ప్యాకెట్లు మరియు స్నాక్స్ పంచడం ఆనందనీ మని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి వారి కుటుంబ సభ్యులు , స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో మట్టిలో మాణిక్యాలకు ఘన సన్మానం




నమస్తే హైదరాబాద్ :
కందుకూరు, పట్టణం లోని వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కోఆర్డినేషన్ తో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం నందు ఈరోజు కందుకూరు నియోజకవర్గం లో ఉన్నటువంటి ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు 2023-24 పదవ తరగతి, ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరము నందు ప్రతిభ కనబరిచిన వారిని ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులు,నగర ఆర్యవైశ్య దాతల చేతుల మీదుగా వారిని ఘనంగా సన్మానించి బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ధర్మతేజ, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి గుర్రం సింగయ్య, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, వాసవి సేవాదళ్ ఉపాధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో ఆర్యవైశ్యులు కేవలం వ్యాపారాలకే పరిమితమయ్యేవారు, కానీ నేటి రోజుల్లో వ్యాపారాలతో పాటు మంచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడి ఉన్నారు. విద్య జీవితంలో ఎంతో విలువైనదని, మంచి విద్య కుటుంబ స్థితిగతులనే మార్చేస్తుంది అని అన్నారు. డబ్బుతో సాధించలేనిది మంచి భవిష్యత్తు సాధించవచ్చు అని అన్నారు. డబ్బు అయినా పోతుందేమో కానీ విద్యను ఎవరు దొంగలించలేరని, ప్రతి ఒక్కళ్ళు బాగా చదివి ఉన్నత స్థితికి సమాజానికి ఆర్యవైశ్యులకి మంచి సేవలు అందించాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల ఆర్యవైశ్య కన్వీనర్ మురారి శెట్టి సుధీర్ కుమార్, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం, కోటా కిషోర్, కంకణాల వెంకటేశ్వర్లు, కాకుమాని ప్రవీణ్ కుమార్, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రవ్వా అరుణ, సెక్రటరీ పబ్బిశెట్టి వెంకట సురేష్, ట్రెజరరీ జయవరపు కనకమహాలక్ష్మి,సొసైటీ అడ్వైజరి మెంబర్స్ వెంకట సాయిలక్ష్మి,వెంకట సాయి దుర్గ,ఈ.సి.మెంబర్ ఇన్నమూరి శ్రీనివాసులు,కోట వెంకటేశ్వర్లు, తదితర ఆర్యవైశ్య మిత్రులు పాల్గొన్నారు.

## వీర బ్రహ్మేంద్ర స్వామివారి ఆరాధన మహోత్సవం లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

నమస్తే హైదరాబాద్ : ట్టణం లోని వెంగళరావు నగర్ వద్ద ఉన్న నవ వికాస్ వద్ద వెంగళరావు నగర్ లోని శివాలయం సమీపంలోని వీర బ్రహ్మేంద్ర స్వామివారి దేవస్థానాలలో జరిగిన వీర బ్రహ్మేంద్ర స్వామివారి ఆరాధన మహోత్సవాల్లో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు ఉండాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మొగిలి కల్లయ్య, పోతుగంటి అలేఖ్య, పోట్లూరి శ్రీనివాసులు, శానం హరి, నాయుడు రాం ప్రసాద్, తిరివీధి ప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో బాధితులకు రూ.1.50 లక్షల ఉచిత వైద్య సేవలు




**నమస్తే హైదరాబాద్ :**
నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు ,రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి రూ.1.50 లక్షల వరకూ నగదు రహిత ఉచిత చికిత్సను అందించడానికి వీలుకల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్‌ను జారీ చేసింది. సోమవారం నుంచే ఇది అమలులోకి వచ్చిందని పేర్కొంది. ప్రమాదం జరిగిన ఏడు రోజుల్లోగా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు. నిర్దేశిత ప్రమాణాలు కలిగి, నమోదైన ఏ ఆసుపత్రిలోనైనా చికిత్స పొందవచ్చు. పోలీసులు, ఆసుపత్రులు, స్టేట్ హెల్త్ ఏజెన్సీల సహకారంతో 'రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం 2025'ను జాతీయ ఆరోగ్య సంస్థ (ఎన్‌హెచ్‌ఏ) అమలు చేస్తుంది. రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ పథకాన్ని అమలు చేయడానికి రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.పథకం అమలు, ఆసుపత్రులను పథకంలో చేర్చడం, బాధితులకు చికిత్స, ఆసుపత్రులకు చెల్లింపులు తదితర అన్ని విషయాలను ఎన్‌హెచ్‌ఏతో సమన్వయం చేసుకొనే బాధ్యత ఈ నోడల్ ఏజెన్సీదే. పథకం అమలు తీరుతెన్నులను పరిశీలించడానికి స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం ప్రకటించింది.

## చెపల కోసం చెరువుతో చెలగాటం మాడుతున్న యువకులు



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు గ్రామంలోని రైల్వే స్టేషన్ కి వెళ్లే రహదారిలో ఉన్న మంచినీటి చెరువులో చేపల కోసం చెరువుతో చెలగాటమాడుతున్న యువకులు ప్రమాదం అంచున ఉండి చాపల కోసం గాలం వేస్తున్నారు భారీ లోతున్న ఈ చెరువులో పొరపాటున జారిపడితే అంతే సంగతులు ప్రాణం పోవడం ఖాయం అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు

## కిషోరి వికాసం కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :** , ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ మండలంలోని కొండముదుసుపాలెం సెక్టార్ లోని మోపాడు -2 అంగన్వాడీ సెంటర్ లోసి డి పి ఓ కే .షర్మిష్ట ప్రకాశం ఆదేశాల మేరకు కిషోరి వికాసం ప్రోగ్రాం-2, బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ మే రెండో వ తేదీ నుంచి, జూన్ పదో తేది వరకు, కిషోరి వికాసం వేసవి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతు%శీ%దన్నారు.

బాల్య వివాహాలు వల్ల కలిగే దుష్ప్రభావాలు, లింగ వివక్షత, అసమానత, బాలల రక్షణ చట్టం,పరిశుభ్రత, కౌమా ర బాల బాలికల నాయకత్వం, సాధికారత వంటి అంశాల పై అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమములో అంగన్వాడీ కార్యకర్తలు సుభాషిని, శ్రీలక్ష్మి, లలిత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఒకే కుటుంబానికి చెందిన ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్

**నమస్తే హైదరాబాద్ :**
చీరాల: ఒకే కుటుంబానికి చెందిన ప్రతిష్టాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో దక్కిన అరుదైన గౌరవం చీరాల మండలం, రామనగర్ గ్రామానికి చెందిన పాస్టర్ కిరణ్ కుమార్, వారి కుమార్తె ఏంజల్ రే విన్నీ, చెల్లెళ్ళు డా ఉషాకిరణ్, ప్రేమ కిరణ్, సత్య కిరణ్ లకు ప్రతిష్యాత్మక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డలో అరుదైన గౌరవ స్థానం లభించింది.విజయవాడికి చెందిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టీన్ దండిగా ఆద్వర్యంలో గతేడాది డిసెయిర్ 1 న విజయవాడలో ప్రపంచస్థాయి సంగీత కార్యక్రమం నిర్వహించారు. అందులో 18 దేశాలకు చెందిన 1,046 మంది " కి బోర్ట్" ప్లేయర్స్ పాల్గొన్నారు. ఇందులో చీరాల రామనగర్ కు చెందిన ఈ కుటుంబ సభ్యులంతా పాల్గొని వారి సత్తా చాటి గిన్నిస్ బుక్ అఫ్ రికార్డ్లో ఘనత సాధించారు.వీరిలో సత్యకిరణ్ మూగ, చెవుడు అయినప్పటికి, మహిళా పోలీస్ గా జాబ్ చేస్తూ తన ప్రతిభను చాటి ఈ రికార్డులో చోటు దక్కించుకోవడం విశేషం.ఈ కుటుంబానికి ఆత్మీయ నాయకులు పాస్టర్ అయినా మద్దిరాల శామ్యూల్ 73 సంఎఎల వయస్సులో తన సత్తా చాటి ఈ రికార్డ్స్ స్థానం




సంపాదించుకోవడం మరొక విశేషం.వీరందరి ప్రతిభను గుర్తించి, ఎంపిక కాబడి ఏప్రిల్ లో శిక్షణ విజయవాడ మెట్రో పాలిటన్ మిషన్ చర్చిలో పాస్టర్ దండిగా అగస్టీన్, సిస్టర్. విజయకుమారి చేతుల మీదుగా సర్టిఫికెట్స్,మెడల్స్ అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు పాస్టర్స్, శ్రేయోభిలాషులు అభినందించారు.

# ఘనంగా అగ్గిపిడుగు అల్లూరి వర్ధంతి

### నివాళులర్పించిన బిసి నేత ధనుంజయ నాయుడు



**నమస్తే హైదరాబాద్ :**
తెల్లదొరలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసిన బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు మాట్లాడుతూ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు101వ వర్ధంతిని జరుపుకుంటున్నామని మన్నెం ప్రజల జీవన స్థితిగతులను చూసి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విప్లవం మొదలు పెట్టారని, అమాయకులైన మన్యం ప్రజలను చేరదీసి వారిని చైతన్య పరచి తెల్లదొరులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని రగిలించి వారి గుండెల్లో నిద్రపోయాడని తెలుగు రాష్ట్రాల్లో విప్లవ శంఖం పూరించిన తొలి తెలుగు వీరుడు ఆంధ్ర శ్రీ అల్లూరి సీతారామరాజు అని ఆయన గుర్తు చేసుకున్నారు. బ్రిటిష్ పాలకుల ఆకృత్యాలను ఎండగట్టి బ్రిటిష్ వారు ఈ దేశం నుంచి వెళ్లిపోవాలని సింహగర్జన చేసి 27 సంవత్సరాల నిండు యవ్వనంలో భరతమాత స్వేచ్ఛ స్వతంత్ర కోసం విలువైన తన ప్రాణాలను త్యాగం చేశాడని, నేడు భారతదేశంలో ఉన్న ప్రతి యువకుడు అల్లూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలని, ఆ మహనీయుల బాటలో ప్రయాణించి వారు చేసిన త్యాగాలతో సిద్ధించిన స్వాతంత్ర ఫలాలు కొంతమంది బడా కాంట్రాక్టర్లకు, కార్పొరేషన్ శక్తులకు, నేటి పాలకులు ధారపోస్తున్నారననే విషయాన్ని తెలియజే చెప్పాలని, ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన దయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్మరాజు వెంకట్ బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ సిఐటియు మండల కార్యదర్శి నీల రామ్మూర్తి కార్మిక నాయకుడు అనగంటి మీనయ్య ఎర్రమళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్

**నమస్తే హైదరాబాద్ :** మే 8వ తేదీ నుండి 23వ తేదీ వరకు హుజూర్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ భూక్యా సైదా నాయక్ తెలిపారు.హుజూర్ నగర్ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 6 వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ చదువుతున్నవిద్యార్థులు ఈ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొనాలని తెలిపారు.ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ఈ శిబిరంలో డాన్స్ డ్రాయింగ్ వాలీబాల్ వ్యక్తిత్వ వికాసం స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలపై నిపుణులచే శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.శిక్షణ శిబిరానికి వచ్చే విద్యార్థులకు స్నాక్స్ కూడా అందచేస్తామని తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## గ్రామశాఖ లే సిపిఐ పార్టీకి పట్టుకొమ్మలు-బత్తినేని హనుమంతరావు



గ్రామాలలో గ్రామ శాఖలేల కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి పట్టుకొమ్మలాంటివని కోదాడ మండల సిపిఐ కార్యదర్శి బత్తినేనిహనుమంతరావు అన్నారు. కోదాడ మున్సిపల్ పరిధిలోని తమ్మరబండపాలెం గ్రామంలో స్థానిక బత్తినేని శ్రీనివాసరావు నివాస గృహములో సిపిఐ నాయకులు కొండా కోటేశ్వరరావు అధ్యక్షతన గ్రామ శాఖ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తమ్మర గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికులు పని చేయాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అనంతరం తమ్మర గ్రామ శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా మాతంగి ప్రసాద్, సహాయ కార్యదర్శిగా రాయపూడి కాటమరాజు, కోశాధికారిగా అల్వాల గురవయ్య లను ఎన్నుకున్నారు అలాగే అల్వాల్ పురం గ్రామ శాఖ కార్యదర్శిగా గోసు నగేష్ ను కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పోతురాజు సత్యనారాయణ, కంబాల స్వామి, గొటిముక్కల కోటి నారాయణ, నిడిగొండ రామకృష్ణ, సయ్యద్ నాగులమీరా, మాతంగి గాంధీ ,సుందరయ్య , నిడిగొండ రాంబాబు, ఎల్లయ్య, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## ఒకప్పుడు తోప్ హీరోయిన్..

ఇండస్ట్రీకి ఎంతోమంది హీరోయిన్స్ వస్తుంటారు పోతుంటారు. కానీ వారిలో కొంతమంది మాత్రమే ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోతారు. అలాంటి వారిలో ఈ చిన్నది ఒకరు. ఒకానొక సమయంలో టాలీవుడ్ లో తోపు హీరోయిన్.. ఏ సినిమా చూసినా ఆమె కనిపించేది. స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్ గా ముందు ఈ చిన్నదాన్నే సెలక్ట్ చేసేవారు. తెలుగుతో పాటు తమిళ్ లోనూ నటించి స్టార్ హీరోయిన్ గా పేరు తెచ్చుకుంది ఈ భామ. అంతే కాదు తన అందంతో ఎంతో మంది కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేసింది ఈ చిన్నది. కానీ ఊహించని విధంగా సౌత్ ఇండస్ట్రీలో ఆమె బ్యాన్ అయ్యింది. చేతులారా చేసిన పనికి తెలుగు, తమిళ్ ఇండస్ట్రీలో ఆమె బ్యాన్ అయ్యింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.?ఒకప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్ ఇలియానా. ముంబైకి చెందిన ఈ బ్యూటీ దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత పోకిరి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఇలియానాకు తెలుగులో ఆఫర్స్ క్యూ కట్టాయి. తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకున్న ఈ బ్యూటీ.. ఆ తర్వాత తమిళం, హిందీలో వరుస అవకాశాలను సొంతం చేసుకుంది. 2006లో 'దేవదాసు' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఇలియానా దశాబ్ద కాలంగా వెనుదిరిగి చూసుకోలేదు. మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, ప్రభాస్, రవితేజ వంటి తెలుగు స్టార్లతో ఇలియానా స్క్రీన్ షేర్ చేసుకుంది. అయితే ఇలియానా తనకు బాగా డిమాండ్ ఉన్న సమయంలో హఠాత్తుగా తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి తప్పుకుంది. ఈ విషయాన్ని గతంలో ఓ నిర్మాత తెలిపారు.సినీ పరిశ్రమలో ఈ నిర్మాతల సంఘాలు చాలా బలంగా ఉన్నాయి. ముఖ్యంగా తెలుగు చిత్రసీమలో టాప్ నటీనటులపై కూడా నిషేధం విధిస్తుంటారు. అలాగే ఇలియానా చేసిన ఓ పని వల్ల ఆమెను తెలుగులోనే కాకుండా తమిళ సినిమాల్లో కూడా బ్యాన్ చేశారు. టాలీవుడ్ఓ ఇండస్ట్రీకి చెందిన ఓ నిర్మాత గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'నటి ఇలియానా ఓ తమిళ సినీ నిర్మాత నుంచి రూ.40 లక్షలు అడ్వాన్స్ గా అందుకుంది. కానీ డేట్స్ మాత్రం ఇవ్వలేదు. ఇచ్చిన డబ్బు తిరిగి ఇవ్వలేదు. ఆ నిర్మాత మాకు ఫిర్యాదు చేశారు. ఫోన్ చేసి విచారించాం. అప్పుడు ఇలియానా మాట్లాడుతూ.. 'నేను డేట్స్ ఇచ్చాను.. కానీ నా డేట్స్ ఉపయోగించలేదు. తర్వాత నిర్మాతల సంఘం లాగ్ షీట్స్ అన్నీ బయటకి తీస్తే.. అడ్వాన్స్ తీసుకున్న నిర్మాతలకు ఇచ్చిన డేట్స్ లో ఇలియానా మరో సినిమాలో నటించిందని తెలిసింది. వెంటనే ఆ నటిపై నిషేధం విధించాం.' మా రూల్ ప్రకారం అడ్వాన్స్ తీసుకున్న తర్వాత సినిమా సెట్ కు వచ్చి నటించాలి. లేదా అడ్వాన్స్ డబ్బు తిరిగి ఇచ్చేయాలి, ఇదే రూల్" అన్నారు. అడ్వాన్స్ తీసుకుని డేట్స్ ఇచ్చి అదే తేదీకి వేరే సినిమాలో నటించడం నేరమని నిర్మాత అన్నారు. ఇలియానా నిషేధానికి గురైనప్పుడు, ఆమె విజయ్ తమిళ చిత్రం 'నన్బన్'లో నటిస్తోంది. తమిళంలో ఆమెకు అదే ఆఖరి చిత్రమని, ఆమెపై నిషేధం విధించామని నిర్మాత తెలిపారు. 2012 తర్వాత ఆరేళ్ల పాటు ఏ తెలుగు, తమిళ సినిమాలోనూ నటించలేదు ఇలియానా. ఆ తర్వాత 2018లో రవితేజ నటించిన 'అమర్ అక్బల్ ఆంటోని' సినిమాలో నటించింది. ఇప్పటివరకు మరో సౌత్ ఇండియన్ సినిమాలో నటించలేదు. ఇలియానా భారత పౌరసత్వాన్ని వదులుకుని 2014లో పోర్చుగల్ పౌరసత్వం పొందింది. 2023లో ఇలియానా మైఖేల్ డోలన్ అనే అమెరికన్ నటుడిని పెళ్లాడింది. వీరికి బాబు జన్మించాడు. ప్రస్తుతం ఇలియానా సౌత్ సినిమాలకు దూరంగా ఉంటుంది.



## క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ఈ పండు మస్తు పని చేస్తుంది..



డ్రాగన్ ఫ్రూట్ లో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. సాచురేటెడ్ కొవ్వులు కూడా చాలా తక్కువగా ఉంటాయి. ఒమేగా 3, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉండటం వల్ల గుండె బలంగా ఉంటుంది. హృదయ సంబంధ సమస్యలు రాకుండా ఉంటాయి. డ్రాగన్ ఫ్రూట్‌లో బీటాసయానిన్స్, ఫ్లేవనాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. వీటితో పాటు విటమిన్ సి కూడా శరీరానికి అందుతుంది. ఇవి శరీరంలో ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గిస్తాయి. దీంతో క్యాన్సర్ కణాలు పెరగకుండా ఉండే అవకాశం ఉంటుంది. ఈ పండులో కాల్షియం, మెగ్నీషియం లాంటి పోషకాలతో పాటు ఫాస్పరస్ కూడా ఉంటుంది. ఇవి ఎముకలకు అవసరమైన పోషకాలు. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. ఎముకల బలహీనత రాకుండా ఉంటుంది.డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కేలరీలు మాత్రం చాలా తక్కువ. ఈ పండు తిన్నప్పుడు కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. దీంతో ఎక్కువగా తినకుండా ఉండే అవకాశం ఉంటుంది. బరువు అదుపులో ఉంచుకోవడానికి ఇది సహాయపడుతుంది.డ్రాగన్ ఫ్రూట్‌లో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పేగులకు ఉపయోగపడుతుంది. జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలు తగ్గుతాయి. పేగుల ఆరోగ్యం మెరుగవుతుంది.డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల రక్తంలో షుగర్ లెవెల్స్ ఒక్కసారిగా పెరగవు. అందువల్ల టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు తక్కువ అవుతాయి. డయాబెటిస్‌ను నియంత్రించుకోవాలనుకునేవారికి ఇది మంచిది. ఈ పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి సహాయపడతాయి. ఇవి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి. ముడతలు ఏర్పడకుండా ఉంటాయి. వయసు పెరిగినా చర్మం కాంతివంతంగా, యవ్వనం ఉట్టిపడేలా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు జుట్టును ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. దీంతో జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు మందంగా, పొడవుగా పెరుగుతుంది. జుట్టు ఆరోగ్యంగా కనిపించేందుకు ఇది సహాయపడుతుంది.

## స్టైలిష్ లుక్‌తో స్టన్నింగ్ ఫీచర్స్‌తో రియల్ మీ ఫోన్..




ప్రముఖ స్మార్ట్ ఫోన్ కంపెనీ రియల్ మీ సీ-75 స్మార్ట్ ఫోన్ లాంచ్ చేయడంతో తన సీ-సిరీస్ స్మార్ట్ ఫోన్స్‌ను విస్తరించింది. సరసమైన ధరలోనే వచ్చే ఈ రియల్ మీ స్మార్ట్ ఫోన్ హెచ్‌డీ ప్లస్ డిస్ ప్లేతో వస్తుంది. అలాగే మీడియా టెక్ చిప్ సెట్ ద్వారా శక్తిని పొందుతుంది. ఈ స్మార్ట్ ఫోన్ ఆండ్రాయిడ్-15 ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా పని చేస్తుంది. అలాగే 6000 ఎంఏహెచ్ బ్యాటరీ ఈ స్మార్ట్ ఫోన్ ప్రత్యేకతగా ఉంటుంది. రియల్ మీ సీ-75 రెండు వేరియంట్లలో వస్తుంది. 4 జీబీ o 128 జీబీ వేరియంట్ స్మార్ట్ ఫోన్ దర రూ.12,999గా ఉంటే 6 జీబీ o 128 జీబీ వేరియంట్ ధర రూ. 13,999గా ఉంది. ఈ స్మార్ట్ ఫోన్ లిల్లీ వైట్, మిడ్నైట్ లిల్లీ, పర్పుల్ బ్లోసమ్ కలర్ ఆప్షన్లలో వస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ రియల్ మీ అధికారిక వెబ్‌సైట్‌తో పాటు ఫ్లిప్ కార్ట్, రిటైల్ దుకాణాల ద్వారా కొనుగోలు చేయవచ్చు. ఈ స్మార్ట్ ఫోన్ 720ఐ1604 పిక్సెల్ రిజల్యూషన్తో 6.67 అంగుళాల హెచ్‌డీ ప్లస్ ఎల్‌సీడీ డిస్ ప్లేతో వస్తుంది. 120 హెచ్‌జెడ్ వరకు రిఫ్రెష్ రేటుతో వచ్చే ఈ స్మార్ట్ ఫోన్ ఆక్టా-కోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 చిప్సెట్ ద్వారా శక్తిని పొందుతుంది. అలాగ ఈ ఫోన్ మెమరీను మైక్రో ఎస్‌డీ కార్డు ద్వారా 2 టీబీ వరకు విస్తరించుకోవచ్చు. ఈ స్మార్ట్ ఫోన్ హైబ్రిడ్ డ్యూయల్ సిమ్ సపోర్ట్‌తో వస్తుంది. రియల్ మీ సీ-75 స్మార్ట్ ఫోన్ 32 ఎంపీ ప్రధాన కెమెరా, 8 ఎంపీ సెల్ఫీ కెమెరాతో వస్తుంది. ఈ స్మార్ట్ ఫోన్ సైడ్-మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సార్, ఐపీ64 రేటింగ్‌తో వస్తుందిఈ స్మార్ట్ఫోన్ మిలిటరీ గ్రేడ్ సర్టిఫికేషన్‌తో వస్తుంది. 45 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్‌తో 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది.

## రోహిత్ రిటైర్మెంట్.. ఇక టీమిండియా కెప్టెన్సీ అతనికే..?



ఐపీఎల్ 2025 మధ్యలో రోహిత్ శర్మ టెస్ట్ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో ఇప్పుడు భారత టెస్టు జట్టు కెప్టెన్సీ పోస్టు ఖాళీ అయింది. మరి ఆ పోస్టు ఎవరికి దక్కుతుందో అని అందరిలో ఆసక్తి నెలకొంది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో టీమిండియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ, న్యూజిలాండ్‌తో స్వదేశంలో మూడు టెస్టుల్లో ఓడిపోవడంతో రోహిత్ కెప్టెన్సీకి ప్రమాదం వచ్చింది. ఐపీఎల్ తర్వాత భారత జట్టు ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. సో.. ఈ సిరీస్ కంటే ముందు జట్టును ఎంపిక చేసే క్రమంలో.. రోహిత్ కెప్టెన్సీపై సెలెక్టర్లు అతని మాట్లాడినట్లు తెలుస్తోంది.కెప్టెన్సీ వదిలేయాలని సెలెక్టర్లు కోరడంతో, కెప్టెన్సీతో పాటు ఇక టీమ్‌లో ఉండటం కూడా కష్టమే అని భావించిన రోహిత్ ఏకంగా టెస్ట్ ఫార్మాట్‌కే రిటైర్మెంట్ ప్రకటించాడు. మరి రోహిత్ తర్వాత రాబోయే ఇంగ్లండ్ టెస్ట్ సిరీస్‌లో భారత జట్టును నడిపించే అవకాశం జస్ప్రీత్ బుమ్రా లేదా శుబ్‌మన్ గిల్‌కు వచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది. వీరిద్దరిలో ఒకరు జట్టుకు నాయకత్వం వహించవచ్చు. ఎక్కువగా అయితే బుమ్రాకే అవకాశం ఉంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అతని కెప్టెన్సీలో టీమిండియా ఒక మ్యాచ్ కూడా గెలిచిన విషయం తెలిసిందే. గాయాల పాలు కాకుండా ఉంటే.. టెస్ట్ ఫార్మాట్‌లో బుమ్రా టీమిండియా కెప్టెన్ అయ్యే ఛాన్స్ ఎక్కువగా కనిపిస్తోంది. మరి టెస్ట్ క్రికెట్‌లో కెప్టెన్‌గా అదిరిపోయే రికార్డ్ ఉన్న విరాట్ కోహ్లీని కూడా సెలెక్టర్లు మరోసారి సంప్రదించే అవకాశం లేకపోలేదు. చూడాలి మరి కొత్త కెప్టెన్‌గా బీసీసీఐ ఎవర్ని నియమిస్తుందో.

## ఏంది.. రోహిత్ రిటైర్మెంట్ అందుకేనా..

రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్ అవుతున్నట్లు రోహిత్ శర్మ సోషల్ మీడియా ద్వారా ప్రకటించాడు. తాను వన్డే క్రికెట్ ఆడటం కొనసాగిస్తానని, కానీ ఇకపై సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడనని రోహిత్ శర్మ అన్నారు. రోహిత్ శర్మ ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నాడు, దీని వెనుక ఉన్న ప్లాన్ ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. అసలు రోహిత్ రిటైర్మెంట్ ప్రకటనలో ఏం చెప్పాడో కూడా తెలుసుకుందాం. రోహిత్ శర్మ చాలా భావోద్వేగంతో టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. రోహిత్ శర్మ తన టెస్ట్ క్యాప్ ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ..' అందరికీ నమస్కారం, నేను టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నానని మీకు చెప్పాలనుకుంటున్నాను. తెల్లటి దుస్తులలో దేశానికి ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవం. సంవత్సరాలుగా మీరు నాకు అందించిన ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు. నేను వన్డే ఫార్మాట్‌లో ఆడటం మాత్రం కొనసాగిస్తాను' అంటూ చెప్పుకొచ్చాడు. టెస్ట్ క్రికెట్ నుంచి రోహిత్ శర్మ రిటైర్మెంట్ అతని అభిమానులను చాలా బాధతోపాటు, నిరాశకు గురి చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. కానీ, మంచి విషయం ఏమిటంటే అతను తన అభిమానులకు ఒక గొప్ప వార్తను కూడా అందించాడు. వన్డే క్రికెట్ ఆడటం కొనసాగిస్తానంటూ శుభవార్త చెప్పాడు. రోహిత్ శర్మ 2027 ప్రపంచ కప్ వరకు ఆడాలని నిర్ణయించుకున్నాడు. అతని కెప్టెన్సీలో, టీం ఇండియా 2023 ప్రపంచ కప్‌లో ఛాంపియన్‌గా నిలిచే అవకాశాన్ని కోల్పోయింది. ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. కానీ, రోహిత్ ఇంకా ఆ ఆశను మాత్రం వదులుకోలేదు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..